# కన్నతల్లి అని చూడకుండా తల్లి తల పగలగొట్టిన కొడుకు



**సంగారెడ్డి జిల్లా వాసవి తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :** సంగారెడ్డి జిల్లా కంది మండలం కోయ గట్టు తండాలో జ్యోతి అనే మహిళను తన కన్న కొడుకు తల్లి తల పగలగొట్టారు. తల్లికి గాయపరచిన కొడుకు తల్లి పరిస్థితి విషమం తలకు తీవ్రమైన గాయమై యురా రక్తస్రావం అయ్యారు అక్కడ ఉన్నవాళ్లు 108 అంబులెన్స్ కు ఇన్ఫర్మేషన్ ఇవ్వడం వలన 108 అంబులెన్స్ సిబ్బంది వచ్చి తక్షణమే ఉటావుటిన కోయగుట్ట తండాకు చేరుకొని తక్షణమే సిబ్బందిని జ్యోతి అని మహిళకు 108 అంబులెన్స్ లో ప్రథమ చికిత్స చేసుకుంటూ సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీటన్నిటికి కారణం కుటుంబ తగాదారి అంటూ తండాలో ఉన్నవారు చెబుతున్నారు మహిళా తీవ్రంగా గాయపడడం జరిగినది 10 సిబ్బంది అయినా ఏంటి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ చిరంజీవి ఫైలెట్ జగదీష్ వీరికి కుటుంబ సభ్యులు తో కలిపి సంగారెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లారు. కుటుంబాల తగాధతో కన్నతల్లిని నెత్తి పగలగొట్టడం మానవత్వం కోల్పోయినటువంటి ఈ సమాజంలో ఇలాంటి కొడుకులు ఉండడం గర్వపడాలో ఏడవాలో తెలియకుండా పోతుంది. ఇలాంటప్పుడు పోలీసు సిబ్బంది కఠినమైన చర్యలు తీసుకోవాలని తండావాసులు తెలిపారు.

# బీసీలను అణచలాని చూస్తే ఊరుకోం

## మాచర్ల విజయకుమార్



**వాస్తవ తెలంగాణ న్యూస్ :** లిలిలిపుల్కల్ కాంగ్రెస్ సర్కారు చేసిన సర్వే తప్పుల తడాఖా అని రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఒప్పుకోవడాన్ని పుల్కల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మాచర్ల విజయ్ కుమార్ స్వాగతిచ్చారు, అయితే బీసీల జనాభాను తగ్గించి వెనుకబడిన వర్గాల ప్రజల కు మానసిక వేదనకు గురిచేసినందుకు ముఖ్య మంత్రి రాష్ట్రంలోని బీసీ లందరికీ బేశారత్ గా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు, అసమగ్రంగా చేసిన సర్వేపై బి ఆర్ ఎస్ తో పాటు బీసీ సంఘాలు ముక్తకంఠంతో అభ్యంత రం వ్యక్తం చేసిన వినకుండా కాంగ్రెస్ అసంపూ ర్తి లెక్కల ఆధారంగా అసెంబ్లీలో తీర్మానం చేయడం ముమ్మాటికి తప్పేనని అంగీకరించాల న్నారు, రెండవసారి సర్వేనైనా సమగ్రంగా చేయడంతో పాటు బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మాచర్ల డిమాండ్ చేశారు, కేవలం తూ తూ మంత్రంగా తీర్మానం చేసి బీసీ రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం పరిధిలోనికి నెట్టి చేతులు దులుపుకుందామంటే మాత్రం బి ఆర్ ఎస్ తో పాటు బీసీ సంఘాలు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ఇచ్చిన మాటను సంపూర్ణంగా నిలబెట్టుకునే వరకు కాంగ్రెస్ ని రాష్ట్రంలోని బీసీ లందరూ నమ్మే పరిస్థితుల్లో లేరనే విషయాన్ని సీఎం గుర్తుపెట్టుకుంటే మంచిదని మాచర్ల విజయ్ కుమార్ సూచించారు.

# మిన్పూర్ తండాలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు

## డాక్టర్ శివకుమార్



**వాస్తవ తెలంగాణ న్యూస్ :** పుల్కల్ మండలం పరిధిలోని మిన్పూర్ తండాలో నిన్న ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్ పాల్గొని పాడి పశువులకు గర్భకోశ చికిత్స లుసాధారణ చికిత్సలు ఎదకు వచ్చినటువంటి పశు వులకు ఎద సూదులు లేగా దూడలకు నట్టల నివారణ మందులు తాపడం జరిగినది, పాడి రైతులకు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి రైతుకు ఒకటి రెండు పశువులు మేలు రకమైన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లింగ నిర్ధారణ వీర్యమును ( ఎదసూదులు ) ఎదకు కొచ్చినప్పుడు ఈ సూదులను వాడినట్లయితే దీని ద్వారా పుట్టే దూడ మేలు రకమైన ఆడదుడలే పుడతాయని పెరిగి పెద్దగైన తర్వాత పూటకు ఆరు నుంచి ఏడు లీటర్లు పాలు ఇస్తాయని నేటి దూడలే రేపటి పాడి పశువులవుతాయని ఆయన అన్నారు నాణ్యమైన పాలు ప్రజలు కోరుకుంటున్నారని పాలకు చాలా డిమాండు రాబోయే రోజుల్లో ఉంటుందని గోపాల మిత్రుల యొక్క సేవలు వినియోగించుకోవాలని రైతులకు సూచించినారు ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ సి అర్జునయ్య, గోపాలమిత్ర ,డప్పు మాణిక్యం, రాజు, వి ఏ మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలనను ఎండగట్టాలి



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్ :** మంచిర్యాల పట్టణం లో బీజేపీ జిల్లా అధ్యక్షుల అధ్యయన వర్క్ షాప్ లో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి హాజరయ్యారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను ఎలా ఎండ గట్టాలి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్య క్రమంలో ఎన్నికల ఇంచార్జి అదిలాబాద్ శాసన సభ్యులు పాయల శంకర, సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# రైతు భరోసా కుషాక్ వెబ్ సైట్ లో లక్షల ఎకరాలు బ్లాక్



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం :** సంగారెడ్డి జిల్లాలో రైతుబంధు రైతు భరోసా అనే పేరుతో వెయిట్సైట్లల్లో రైతుల భూములు అయ్యాయి. పంట పెట్టుబడి సాయం వాటికి బందు. రైతు భరోసా వెబ్సైట్లలో సర్వే నంబర్ల బ్లాక్ ఉన్న భూమిలోను కొంత కొన్ని జిల్లాల్లో రెండు ఎకరాలు ఉన్న రైతుకు అసలు భూమి లేదట సిద్దిపేట జిల్లాలో ఆరెకరాల వ్యక్తికి నాలుగే ఉన్నట్లు చూపిన వైనం. సంగారెడ్డి జిల్లాలో వట్టిపల్లి మండలంలో ఒక వ్యక్తికి రెండు ఎకరాలు ఉంటే 11 రూపాయలు జమ కావడం విశేషం. భరో సా జమా కాకపోవడంతో ఆర తీస్తే అసలు విషయం వెల్లడి అలాంటప్పుడు రైతులు ఆందోళనలో పడ్డారు. ఇక రైతులు వెళ్లి రెవెన్యూ అధికారులకు అడగ మాకు ఏమి తెలువది వెబ్సైట్ చూపియట్లేదు అని చేతలెత్తేస్తున్న రెవెన్యూ సిబ్బంది. ఇలాంటి అప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి మాటలు ఏమయ్యాయని రైతులు పంట పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి 15000 ఇస్తామని ఆఖరికి 12000 ఇస్తామని చెప్పి ఆఖరుకు ఆరు నెలలకు 6000 ఇస్తామని చెప్పి అవి కూడా చెప్పేసిన చేతులు ఎత్తేసిన వైనం కనిపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు ఏమైపోవాలని అధికారులను గట్టిగా అడుగుతే మాకు తెలవదు అంటున్నారు మరి ఎవరిని అడగాలో ఏమి ఆలోచించుకోవాలో అని రైతుల్లో భయాందోళనలు కల్పిస్తున్నారు. మూడెకరాల లోపు వారికి జమ అయ్యాయని అన్నారు కానీ కొంతమందికి మాత్రమే అవ్వడం విచారకరమని రైతులు తెలిపారు ఇలాంటప్పుడు కలెక్టర్లు రెవెన్యూ అధికారులు డిప్యూటీ కలెక్టర్లు ఎమ్మార్వోలు ఎంపీడీవోలు అగ్రికల్చర్ అధికారులు ఏం పని చేస్తున్నారని రైతులు తెగేసి చెబుతున్నారు. ధరణి వెబ్సైట్ను మార్చి గందరగోళంలోకి నచ్చినటువంటి వెబ్సైట్ తెలుగు రైతుల భూములు గైప్ కావడం ఏమిటని దీనికి కారణం ఎవరిని ఎవరికీ అర్థం కాకుండా తెలియకుండా ఉంది ఉన్నటువంటి వ్యవసాయ శాఖ మంత్రులు ఉన్నటువంటి మంత్రులు అందరూ ఏం చేస్తున్నారని తెలంగాణ రైతులు అందరూ ఆ నోట ఈ నోట అందరికీ తెలిసిపోయింది.

# శ్రీ చైతన్య స్కూల్లో తీవ్ర ఉద్రిక్తత

## కదలి వచ్చిన విద్యార్థి సంఘాల నాయకులు
## నిరసన తెలిపిన బీజేవైఎం నాయకులు
## విద్యాశాఖ అధికారి కనిపించడం లేదని ఎస్ఐకి వినతి పత్రం



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్:** మేడ్చల్ లోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీజేవైఎం మేడ్చల్ పట్టణ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం శ్రీ చైతన్య పాఠశాల ముందు బైఠాయించిన బీజేవైఎం,ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాల యాజమాన్యానికి, విద్యాధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇంతకు యాజమాన్యం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో పాఠశాలలోనికి వెళ్లి సామాగ్రిని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ.. ఫీజుల పేరిట లక్షల రూపాయలు శ్రీ చైతన్య యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తుందని ఆరోపించారు. ఫీజు డ్యూ ఉంటే తోటి విద్యార్థుల ముందు వేధింపులకు గురిచేసి నందుకే పదవ తరగతి విద్యార్థిని అఖిల మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుని మృతి చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య పాఠశాల గుర్తింపు రద్దుచేసి విద్యార్థిని కుటుంబానికి తగిన న్యాయం చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ విద్యార్థిని అఖిల ఆత్మహత్య కాదని ఇది శ్రీ చైతన్య హత్య అని అన్నారు. ప్రైవేటు పాఠశాలలు ఇష్టా రీతిగా వ్యవ హరిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, సదరు ప్రైవేట్ పాఠశాలలపై కనీస చర్యలు కూడా తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎన్నికల్లో ఉద్యోగుల సహకారం కీలకం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :** ఎన్నికల్లో నిర్వహించి నా ఉద్యోగుల సహకారం కీలకమని స సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో గురువారం టీఎన్జీవో నాయకులు కలిశారు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు తమ వంతు సహకారం అందిస్తామని కలెక్టర్కు సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనం కలెక్టర్ మాధురి. ఎన్ యు జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ కార్యదర్శి రవి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు ప్రతి ఎన్నికల్లో సహకారం వారిది కీలకముగా ఉంటుందని ఆమె తెలిపారు. ఎక్కడో ఇప్పుడు అంటే పొట్ట బదులు ఎన్నికలు కాబట్టి పట్టణాల్లో జరుగుతాయి మామూలు ఎన్నికల్లో అయితే ప్రతి చిన్న గ్రామంలో అయినా వెళ్ళవలసి ఉంటుంది అక్కడ వెళ్లి ఎన్నో సమస్యలు ఉన్న ఉద్యోగుల సహకారం ఉంటుందని ఆమె తెలిపారు. ప్రతి విషయానికి ఎన్నికల్లో వారికి బాధ్యత ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ, కార్యదర్శి రవి పాల్గొన్నారు.

# జై మెయిన్స్ లో మంచి ర్యాంకు రావడం అభినందనీయం సంగారెడ్డి పట్టణ సీఐ రమేష్




**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి తీమాణిక్యం :** సంగారెడ్డి పట్టణానికి చెందిన జై మెయిన్స్ లో కార్తీక్ అనే విద్యార్థికి 97. 17% పర్సంటేజ్ రావడం అభినందనీయమని సంగారెడ్డి పట్టణ సీఐ రమేష్ తెలిపారు. కార్తీక్ ను సిఐ గురువారం సన్మానించారు ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో మంచి స్థానానికి ఎదగాలని ఆకర్షించారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడు ఇలాంటి ఆలోచనలు ఎలాంటి చెడు అలవాట్లు నేర్చు కోకుండా ఉండి మంచిగా చదువుకుంటే భవిష్యత్తులో మంచి స్థానానికి ఎదురుగా గలరని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థికి ఒక కల ఉంటుంది ఆ విద్యార్థి దశ నుండి అలాంటి కలలు నిజం చేసుకోవాలని ఆయన తెలిపారు, ఉన్నతమైనటువంటి చదువులు చదివి మంచి పొజిషన్లో ఉండి పదిమందికి సహకారం చేసేలా ఉండాలని అలాగే తల్లిదండ్రులకు మంచి గౌరవం ఇచ్చి వారి యొక్క పేరును నిలబెట్టాలని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థి ఒక విద్యార్థిని చూసి నేర్చుకోవడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్నటువంటి 60% విద్యార్థులు చెడు అల్వాట్లకు బానిసలుగా మారుతున్నారని అలాంటి విద్యార్థులకు తల్లిదండ్రులు చెప్పి భవిష్యత్తులో మంచి స్థానానికి ఎదిగేలా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు వేణుగోపాలకృష్ణ పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల పై అవగాహన కార్యక్రమం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :** సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల లో గణిత శాస్త్ర విభాగము ఆధ్వర్యంలో పోటీ పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేఎల్ విశ్వవిద్యాలయము గ్లోబల్ బిజినెస్ స్కూల్ కు చెందిన పి శరత్ సింహ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షల పై పూర్తి అవగాహనను కలిగినప్పుడే వాటిలో విజయాన్ని సాధి స్తారని, ప్రధానంగా జామ్, ఐఐటి, ఇతర ఉపాధి, ఉద్యోగ అవకా శాలకు సంబంధించిన పోటీ పరీక్షలకు విద్యార్థులు హాజరయ్యే టప్పుడు ఆయా పరీక్షలకు సంబంధించి పూర్తి పరిజ్ఞానాన్ని కలిగి ఉండడమే కాకుండా పూర్తిగా సంసిద్ధం కావాలని అప్పుడే విజయం సాధ్యమవుతుందని తెలిపినారు. విద్యార్థులకు ఐసెట్ మేనేజ్మెంట్ మరియు ఐఐటి పరీక్షల విధానాన్ని తెలపడమే కాకుండా ఏ విధంగా ఆ పరీక్షలను వ్రాయాలో, ఎటువంటి పుస్త కాలను చదవాలో వివరంగా తెలపడం జరిగింది. సీనియర్ మార్కెటింగ్ మేనేజర్లైన సునీల్ మరియు ప్రవీణ్ లు పోటీ పరీక్షల విధానాన్ని వివరంగా వివరించడం జరిగింది. అనంతరం గణిత శాస్త్ర విభాగానికి సంబంధించి నాలుగవ సెమిస్టర్ లో అత్యధిక మార్పులను సంపాదించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు మరియు మెమొంటోలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గణితశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ సుజాత మాట్లాడుతూ తాము ఈ కార్య్ర కమాన్ని నిర్వహించడానికి పూర్తిగా సహకరించిన కళాశాల ప్రిన్సిపల్ మరియు ఇక్కడికి వచ్చి అనేక విషయాలను విద్యార్థుల కు విభజించిన రిసోర్స్ పర్సన్‌కు టేకర్తజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్య క్రమం లో ఇతర అధ్యాపకు బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దీక్ష పూర్తి.. ప్రయాగ్ రాజ్‌ను వీడనున్న 10 లక్షల మంది!



**ప్రయాగ్ రాజ్ :**ప్రపంచంలోనే అతి పెద్దదైన ఆధ్యాత్మిక కార్యక్రమంగా పేర్కొంటున్న మహాకుంభమేళా చివరకు వచ్చేస్తోంది. నిత్యం లక్షలాది మంది పుణ్యస్నానాలు ఆచరిస్తునన ఈ కార్యక్రమం మరో కీలక ఘట్టానికి చేరుకుంది. బుధవారం నాటికి ప్రయాగ్ రాజ్ కు విచ్చేసిన భక్తులు 46.25 కోట్ల మందిగా చెబుతున్నారు. బుధవారం మరో విశేషమైన రోజు కావటంతో భారీ ఎత్తున భక్తులు రావటం.. ఒక్కరోజులో 2 కోట్ల మందికి పైగా పుణ్యస్నానాలు ఆచరించినట్లుగా అధికార వర్గాలు వెల్లడించాయి. మహాకుంభమేళాలో అత్యంత పవిత్రమైన రోజుల్లో ఒకటైన మాఘ పూర్ణిమ వేళ భక్తులు పోటెత్తారు.ఇదిలా ఉండగా.. మహాకుంభమేళా సందర్భంగా ప్రయాగ్ రాజ్ కు వచ్చి.. గడిచిన నెల రోజులుగా అక్కడే ఉంటూ దీక్ష చేపట్టిన పదిలక్షల మంది తమ కల్పవాసీ దీక్షను ముగించారు.దీంతో.. వీరంతా ఒక్కసారిగా ప్రయాగ్ రాజ్ ను వీడనున్నారు. దీంతో.. పెద్ద ఎత్తున ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతాయన్న ఆందోళన పోలీసుల్లో ఉంది. అందరూ ట్రాఫిక్ నిబంధనల్ని పాటించాలని..పార్కింగ్ స్థలాల్ని మాత్రమే వినియోగించాలనంటూ అధికారులు కల్పవాసీలకు విన్నవించుకుంటున్నారు.


మరోవైపు ప్రత్యేక రోజు కావటంతో హెలికాప్టర్ నుంచి భక్తుల మీద పూలవర్షం కురిపించారు అధికార వర్గాలు. యూపీ రాజధాని లక్నోలోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో ఏర్పాటు చేసిన వార్ రూం నుంచి సీఎం యోగి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ముఖ్యమంత్రితో పాటు డీజీపీ.. రాష్ట్ర హోం శాఖ ముఖ్య కార్యదర్శి తదితరులు సీఎం కార్యాలయంలోనే ఉన్నారు. పలువురు ప్రముఖులు పుణ్యస్నానాలు ఆచరించిన వారిలో ఉన్నారు. ఇదిలా ఉండగా.. మరో ఆసక్తికర అంశం వెలుగు చూసింది.జనవరి 13న మొదలైన ఈ మహాకుంభమేళాలో కోట్లాది మంది భక్తులు హాజరు కావటం తెలిసిందే. ఈ భారీకార్యక్రమానికి తగ్గట్లే యూపీ ప్రభుత్వం భారీ ఏర్పాట్లను చేపట్టింది. ఇక్కడ ఏర్పాటు చేసిన సెంట్రల్ ఆసుపత్రుల్లో ఇప్పటివరకు 12 మంది గర్భిణీలు డెలివరీ కావటం ఒక ఎత్తు అయితే.. అవన్నీ నార్మల్ డెలివరీలే కావటం మరో ఆసక్తికర అంశంగా చెబుతుననారు. వీరిలో యూపీ.. మధ్యప్రదేశల్.. రాజస్థాన్.. జార?ండ్ రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారు.పుట్టిన పిల్లల్లో ఆడపిల్లలకు బసంతి.. గంగ.. జమున.. బసంత్ పంచమి.. సరస్వతి పేర్లు పెట్టగా.. మగపిల్లలకు కుంభ్.. భోలేనాథ్.. బజ్ రంగీ.. నంది పేర్లను పెట్టుకున్నట్లుగా అధికారులు వెల్లడించారు. ఈ నెల16న ముగిసే ఈ మహాకుంభమేళాకు అంతకంతకూ భక్తుల రద్దీ ఎక్కువ అవుతోంది. ముగింపు వేళకు రికార్డు స్థాయిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తారని చెబుతున్నారు.

# పిల్లి చేసిన లొల్లితో హైదరాబాద్‌లో అక్కడ ఆగమాగం



**హైదరాబాద్ :**హైదరాబాద్ పాతబస్తీలోని టప్పాచబుత్ర లోని సంకట విమోచన హనుమాన్ ఆలయంలో బుధవారం ఉదయం 8 గంటల వేళలో శివాలం ఒక పిల్లి చేసిన పని.. పె..ద్ద పంచాయితీనే నడిచింది. ఇందుకు హైదరాబాద్ లోని పాతబస్తీ వేదికగా మారింది. లక్కీగా అక్కడ సీసీ కెమేరాలు ఉండటం.. అవి సరిగా పని చేయటంతో పిల్లి చేసిన ఘనకార్యాన్ని గుర్తించిన పోలీసులతో.. అప్పటివరకు నడిచిన ఉద్రిక్తత సదలిపోయింది. ఇంతకూ అసలేం జరిగిందంటే.. హైదరాబాద్ పాతబస్తీలోని టప్పాచబుత్ర లోని సంకట విమోచన హనుమాన్ ఆలయంలో బుధవారం ఉదయం 8 గంటల వేళలో శివాలం వద్ద మాంసం ముక్క పడి ఉండటాన్ని గుర్తించారు. ఇదెలా వచ్చిందన్న చర్చ అక్కడ అలజడి రేగింది. ఇతర వర్గాలకు చెందిన వారు చేసిన పనేనని.. ఆలయాన్ని అపవిత్రం చేశారంటూ భక్తులు ఆగ్రహంతో ఊగిపోయారు. ఈ అంశంపై కొందరు పోలీసులకు సమాచారం ఇవ్వటంతో వారు రంగంలోకి దిగారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులతో పాటు.. ఇష్యూలో ఉన్న సెన్సిటివిటీ కారణంగా పోలీసు ఉన్నతాధికారులు సైతం రంగంలోకి దిగారు.ఆలయ పరిసరాల్లో ఉన్న సీసీ పుటేజ్ ను పరిశీలించేందుకు ప్రత్యేకంగా నాలుగు టీంలను ఏర్పాటు చేశారు. వాటిని జల్లెడ వేసే క్రమంలో ఒక రెండు కెమేరాల్లో పిల్లి ఒకటి నోట్లో పట్టుకొచ్చిన మాంసం ముక్కను ఆలయంలో వదిలి వెళ్లిన వైనాన్ని గుర్తించారు. ఈ సీసీ ఫుటేజ్ ను విడుదల చేయటంతో పాటు.. అసలేం జరిగిందన్న వివరణను ఇవ్వటంతో అక్కడ ఉద్రికత్త సడలింది. మొత్తానికి పిల్లి పెట్టిన పంచాయితీకి సీసీ కెమేరాలు ఉండటంతో అయ్యింది .

# ఆమెకు మరణం ఒక వరం



**కర్ణాటక :**మరణం గౌరవంగా ఉండాలని ఈ దేశంలో కోరుతూ ఉన్నారు. కారుణ్య మరణాన్ని ప్రసాదించాలని అడిగేవారూ ఉన్నారు. కానీ కర్ణాటక ప్రభుత్వం దానిని తొలిసారిగా అమలు చేస్తోంది. దేశంలో ఇది ఒక విప్లవాత్మకమైన నిర్ణయం. నిజంగా చెప్పాలీ అంటే చారిత్రాత్మకమైన నిర్ణయం.ఇతర దేశాలలో కారుణ్య మరణాలకు అనుమతి ఉంది. దేశంలో దానిని తొలిసారి అమలు చేస్తున్న ఘనత కర్ణాట్క ప్రభుత్వానిదే. ఇక ఆ కారుణ్య మరణాన్ని వరంగా పొందబోతున్నది ఒక మహిళ. ఆమె కూడా ఈ దేశంలో ఒక రికార్డుగా మిగలబోతున్నారు. ఎవరినీ ఎప్పటికీ నయం కానీ వ్యాధులతో సుదీర్ఘకాలం అవస్థలు పడుతూ జీవశ్చవం గా ఉన్న వారికి ఈ కారుణ్య మరణాన్ని అనుమతిస్తారు.అలా చూస్తే కనుక కర్ణాటకలోని 85 ఏళ్ళ రిటైర్డ్ టీచర్ కరిబసమ్మది ఈ తరహా తొలి మరణం కానుంది. ఆమె ఏకంగా మూడు దశాబ్దాలకు పైగా స్లిప్డ్ డిస్క్ కారణంగా దీర్ఘకాలిక వెన్నునొప్పితో బాధపడుతున్నారు. దానితో పాటుగా కాన్సర్ బారిన పడి నరకం అనుభవిస్తున్నారు.ఆమె ఇపుడు సుప్రీం కోర్టు ఆదేశాలతో కర్ణాటక ప్రభుత్వం అమలు చేస్తున్న కారుణ్య మరణాన్ని పొందే వరాన్ని అందుకున్నారు. ఆమె జీవితంలో విలువైన కాలం అలా జీవితం లేని మరణంగానే గడచిపోయింది. దాంతో ఆమె అలుపెరగని పోరాటం బతుకు కోసం చేశారు. కానీ కుదరని పరిస్థితుల్లో శాశ్వతమైన విశ్రా ంతిని కోరుకుంటున్నారు.ఒక విధంగా ఆమె చరిత్రను ఈ దేశంలో సృష్టించబోతున్నారు. మరణం ఒక వరమని ఆమె చెప్పబోతున్నారు. జీవితం ఒక శాపమని కూడా ఆమె తన అను భవాన్ని చరిత్రలో చేర్చబోతున్నారు. ఎవరికైనా జీవితం తీపిగా మరణం చేదుగా ఉంటుంది. కానీ కొందరు దురదృ ష్టవంతులకు జీవితమే భయంకరంగా ఉంటుంది. చేదుగా మారుతుంది. అటువంటి వారి విషయంలో మరణమే మేలు అన్నట్లుగా ఉంటుంది. అందుకే ఆమె మరణాన్ని ఆశ్రయి స్తున్నారు. మృత్యు కౌగిలిఒని చేరే తొలి మహిళగా మార బోతున్నారు.ఇది ఆరభంగా ఉంటే ఈ కారుణ్య మరణాల జాబి తాలో ఇంకెందరు చేరుతారో చూడాలి అంతే కాదు కర్ణాటక శ్రీకారం చుట్టిన ఈ విధానం రేపటి రోజున దేశంలో మిగిలిన రాష్ట్రాలు కూడా అనుసరిస్తే కనుక జీవితంతో పాటు మర ణంలోనూ చూడాల్సి ఉంది.

# రఘురామ రాజుకి షాక్ సీఐడీ రిటైర్డ్ ఏఎస్పీ పాల్ విడుదల!

**గుంటూరు :**రఘురామకృష్ణరాజు ఫిర్యాదు మేరకు నమోదు చేసిన కేసులో విజయ్ పాల్ ఏ4గా ఉన్నారు.ఏపీ డిప్యూటీ స్పీకర్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో నింది తుడు, సీఐడీ రిటైర్డ్ ఏఎస్పీ విజయ్ పాల్ కి గుంటూరు జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో వాంగ్మూలం ఇవ్వాడానికి రఘురామకృష్ణరాజు వచ్చిన రోజే విజయ్ పాల్ కి బెయిల్ మంజూరు కావడం విశేషం.



కాగా, రఘురామకృష్ణరాజు ఫిర్యాదు మేరకు నమోదు చేసిన కేసులో విజయ్ పాల్ ఏ4గా ఉన్నారు.ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కేసులో తాజా అప్డేట్ రాజకీయంగా సంచలనం రేకెత్తిస్తోంది. వైసీపీ అధికారంలో ఉండగా, రాజద్రోహం కేసులో ఆయనను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే అప్పట్లో ఆయనపై కస్టోడియల్ టార్చర్ చేశారని కేసు నమోదైంది.

# బిగ్ బ్రేకింగ్ వల్లభనేని వంశీ అరెస్ట్!



**విజయవాడ :**గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని ఏపీ పోలీసులు గురువారం ఉదయం హైదరాబాద్ లోని గచ్చిబౌలిలో అరెస్ట్ చేశారు. అనంతరం.. ఆయనను విజయ వాడ తరలిస్తున్నారు. ఈ సందర్భంగా... బీ.ఎన్.ఎస్. సెక్షన్ 140(1), 308, 351(3) రెడ్ విత్ 3(5) కింద కేసులు నమోదు చేసినట్టు చెబుతున్నారు.అవును... గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీని ఏపీ పోలీసులు హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా... వంశీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు కూడా పోలీసులు నమోదు చేశారని తెలుస్తోంది. ఇదే సమయంలో కిడ్నాప్, దాడి కేసుల్లో అరెస్ట్ చేస్తున్నట్టు వంశీ భార్యకు పోలీసులు నోటీసుల్లో తెలిపారు.ఈ సందర్భంగా... వంశీని అదుపులోకి తీసుకున్న ఏపీ పోలీసులు హైదరాబాద్ నుంచి విజయవాడకు తరలిస్తున్నారు. ఇది ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ప్రధానంగా... గన్నవరం టీడీపీ ఆఫీస్ పై దాడి కేసులోనే వంశీని అదుపులోకి తీసుకున్నారని చెబుతున్నారు.మరోపక్క.. ఈ అరెస్ట్ ను వైసీపీ ఖండించింది. దీన్ని.. కూటమి సర్కార్ కక్ష సాధింపుచర్యగా అభివర్ణించింది. ఇందులో భాగంగా... మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని అక్రమ కేసులో పోలీసులు అరెస్ట్ చేశారని.. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ముందస్తు బెయిల్ లో ఉన్నారని తెలిపింది.ఇటీవల టీడీపీ ఆఫీస్ పై దాడి ఫిర్యాదును సత్యవర్ధన్ వెనక్కి తీసుకున్నాడని తెలిపింది. అయినప్పటికీ వంశీని కూటమి నేతలు టార్గెట్ చేశారని.. మరో అక్రమ కేసు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారని తెలిపింది. ఈ సందర్భంగా... ఈ కక్ష పూరిత రాజకీయాలు ఇంకెన్నాళ్లు చంద్రబాబు అని ఎక్స్ వేదికగా వైసీపీ ప్రశ్నించింది.కాగా గన్నవరం తెలుగుదేశం కార్యాలయంపై దాడి కేసులో ఇటీవల ఆసక్తికర పరిణామం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరైన ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్.. తనకు ఈ కేసుతో ఎలాంటి సంబంధం సమర్పించారు.

# ఇన్ కం ట్యాక్స్ ఇక ఇంటింటికీ అర్థమయ్యేలా చట్టంలో సమూల మార్పులు

**హైదరాబాద్:**రైల్వే బడ్జెట్ సాధారణ బడ్జెట్ లో విలీనం.. ఏప్రిల్ 1కి బదులు ఫిబ్రవరి 1నే పార్లమెంటుకు సమర్పణ.. ప్రణాళికా సంఘాన్ని ఎత్తేసి నీతీ ఆయోగ్.. ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో కొత్త న్యాయ చట్టాలు.. ఇలా బ్రిటిష్ హయాం నాటి వ్యవస్థల్లో ఒకటికి రెండు కీలక మార్పులు చేస్తూ వస్తున్న నరేంద్ర మోదీ ప్రభుత్వం మరో కీలక అడుగు వేయబోతోంది.సాధారణ ప్రజలకు ఒక పట్టాన కొరుకుడు పడని ఇన్ కం ట్యాక్స్ యాక్ట్ (ఆదాయపు పన్ను చట్టాన్ని) సరళీకరించనుంది. ఇప్పుడున్నది దశాబ్దాల కిందటి చట్టం. దీని స్థానంలో కొత్తదానిని తేనున్నారు. ఈ మేరకు బిల్లును గురువారం లోక్ సభలో ప్రవే శపెట్టనున్నారు. కేంద్ర మంత్రి వర్గం ఆమోదం పొందిన ఈ బిల్లులో 526 సెక్షన్లు, 23 ఛాప్టర్లు, 16 షెడ్యూళ్లు ఉన్నాయి.బిల్లులో పేర్కొన్న ప్రకారం.. 'ట్యాక్స్ ఇయర్'.. 'ప్రీవియస్ ఇయర్' గా మారనుంది. ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెడుతున్నా ఆర్థిక సంవత్సరాన్ని ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకు లెక్కిస్తున్నారు. పన్ను చెల్లింపుదారులు ఈ వ్యవధిలో ఆర్జించిన మొత్తానికి మరుసటి ఏడాది రిటర్న్ ఫైల్ చేస్తారు. అయితే, ఇప్పటివరకు ముందు సంవత్సరాన్ని ట్యాక్స్ ఇయర్ అని, పన్ను చెల్లిస్తున్న సంవత్సరాన్ని అసెస్‌మెంట్ ఇయర్ అని అంటున్నారు.అయితే, కొత్త బిల్లు ప్రకారం.. ట్యాక్స్ ఇయర్ కాస్త ప్రీవియస్ ఇయర్ గా మారనుంది.టేబుళ్లు, ఫార్ములాలతో బిల్లులోని చాలా అంశాలు సంక్షిప్తంగా అందరికీ అర్థమయ్యేలా తీర్చిదిద్దారు. పార్లమెంట్‌లో బిల్లు పెట్టాక స్టాండింగ్ కమిటీకి పంపుతారు. పార్లమెంట్ ఆమోదం పొందాక వచ్చే ఏడాది అంటే.. 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది.ఇప్పుడున్న ఆదాయ పన్ను చట్టం 1961 నాటిది. ఇందులో 298 సెక్షన్లు ఉంటే.. కొత్త బిల్లులో వాటిని 526 కు పెంచారు. 14 షెడ్యూళ్లను 16 చేయనున్నారు. అయితే, చాప్టర్లు (23) మారడం లేదు. పాత బిల్లు 880 పేజీల్లో ఉంటే.. కొత్త బిల్లును 622 పేజీలకు కుదించారు. 1961 తర్వాత పలు సవరణలతో పేజీల సంఖ్య పెరుగుతూ వచ్చింది.ట్యాక్స్ అడ్మినిస్ట్రేషన్ రూల్స్, డిజిటల్ ట్యాక్స్ మానిటరింగ్ సిస్టమ్స్ వంటి వాటిని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డెరెక్ట్ ట్యాక్సెస్



# పాస్ అయితే విమానం ఎక్కిస్తా కలెక్టర్ ఇలా త్రిపాఠి గిఫ్ట్



**నల్గొండ జిలా:**నల్గొండ జిల్లాలోని కనగల్ కస్తూర్బా గాంధీ విద్యార్థినులకు కలెక్టర్ బంపర్ ఆఫర్ ఇచ్చారు. పదో తరగతిలో పదికి పది జీపీఏ సాధిస్తే విమానం ఎక్కిస్తానని హామీ ఇచ్చారు. విజయ వాడ, చెన్నై లాంటి పట్టణాలకు విమానంలో తీసుకెళతానని చెప్పారు. బుధవారం రాత్రి కనగల్ కస్తూర్బా హాస్టల్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి, కిచెన్, హాస్టల్ రూంలను పరిశీలించారు.విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పబ్లిక్ పరీక్షలకు బాగా చదువుకోవాలని సూచించారు. మంచి మార్కులు తెచ్చుకుంటే విమానం ఎక్కిస్తానని చెప్పారు. ఆపై వారితో కలిసి సెల్ఫీ దిగారు. కలెక్టర్ తో పాటు ఎంఈవో వసుమలత, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు.

# పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్

**నిజామాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి13:** బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ సమయాపా లన పాటిస్తూ పారిశుద్ధ్య పనులను చేపట్టాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్ ఆదేశించారు. గురువారం తెల్లవారుజామున నగరం పాలక సంస్థ పరిధిలో పలు డివిజన్లలో పారి శుద్ధ్య నిర్వహణ పను లను కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్ పరిశీలించారు. చెత్త, చెదారం లేకుండా, మురుగునీటి కాలువల్లో ఎప్పటి కప్పు డు పూడికను తీస్తూ శుభ్రంగా ఉంచాలని సూచించారు.కంటేశ్వర్, గొల్ హనుమాన్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య సిబ్బందికి కమిషనర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు




# కాంగ్రెస్‌కు కొత్త సారథి.. పార్టీ అధ్యక్షుడి మార్పుపై జోరుగా ఊహాగానాలు



**బెంగళూరు:** రాష్ట్రంలో గ్రూపు విభేదాలతో పాటు నాయకత్వ మార్పు, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొత్తవారికి అవకాశం ఇవ్వాలనే చర్చలు సాగుతున్న తరుణంలోనే రాష్ట్ర ప్రజాపనుల శాఖా మంత్రి సతీశ్ జార్కిహొళి రెండు రోజులుగా ఢిల్లీలో మకాం వేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లను కలిశారు. ఆయన ఏ అంశాలపై మారింది.

